ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు.
2. భారత్ తన మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ మిషన్ గగన్‌యాన్‌కు పూర్తిగా సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. మూడు రోజుల భారత్ పర్యటన నిమిత్తం ఫిజి ప్రధానమంత్రి సిటివేని రబుక ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు.
4. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

-----------------------------

## AMIT SHAH-SPEAKERS CONFERENCE

రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు. తొలి భారత స్పీకర్ విఠల్‌భాయ్ పటేల్ శతజయంతి స్మారకార్థం ఈ సదస్సును దేశ రాజధానిలోని ఢిల్లీ అసెంబ్లీలో నిర్వహిస్తున్నారు.

దేశ రాజధానిలో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సులో రాష్ట్రాల శాసనసభల స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లతో పాటు, శాసన మండలి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొంటున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో చర్చలు, అనుభవాలను పంచుకుంటారు. ఉత్తమ పద్ధతులను పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి, శాసనసభల పనితీరు కోసం కొత్త విధానాలను అన్వేషించడానికి ఈ సదస్సు దోహదపడుతుందన భావిస్తున్నారు. కృత్రిమ మేధ- ఆధారిత

సాధనాలు వంటి డిజిటల్ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టసభల పనితీరులో పారదర్శకత, సామర్థ్యం పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యం. విఠల్‌భాయ్ పటేల్ తో పాటు భారతదేశ పార్లమెంటరీ సంస్థల వికాసానికి సంబంధించిన అరుదైన ఆర్కైవల్ రికార్డులు, ఛాయాచిత్రాలు, పత్రాలతో కూడిన ప్రత్యేక ప్రదర్శనను కూడా హోంమంత్రి ప్రారంభించారు. విఠల్‌భాయ్ పటేల్ జీవితం ఆధారంగా ఒక స్మారక తపాలా బిళ్ళను కూడా మంత్రి విడుదల చేశారు.

**NSD**

---------------------------

**GAGANYATRI-RAJNATH**

భారత్ తన మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ మిషన్ గగన్‌యాన్‌కు పూర్తిగా సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.  ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదని, స్వావలంబన భారతదేశం ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయం అని అన్నారు. ఈ మిషన్‌కు ఎంపికైన గగన యాత్రికులు గ్రూప్ కెప్టెన్లు శుభాన్షు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లకు ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రసంగిస్తూ రక్షణ మంత్రి ఈ విషయం చెప్పారు. భారతదేశం అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపడం మాత్రమే కాకుండా, తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించిందని అన్నారు. భారతదేశం ఇప్పటికే చంద్రుని నుండి అంగారక గ్రహం వరకు తన ఉనికిని నిరూపించిందని మంత్రి అన్నారు. భారతదేశం అంతరిక్షాన్ని కేవలం పరిశోధనా రంగంగా చూడదని, ఆర్థిక వ్యవస్థ, భద్రత, శక్తి, రేపటి మానవాళి భవిష్యత్తుకు ముఖ్యమైన రంగంగా చూస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**SB RAJNATH SINGH**

**NSD**

---------------------------

**COAL MINISTER-MINERAL EXCHANGE**

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ మాదిరిగానే మినరల్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్‌ను కేంద్రం ఏర్పాటు చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, సెబీ నిబంధనలకు అనుగుణంగా మినరల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత ఖనిజ ఎక్స్ఛేంజ్ పరిశ్రమలు, వ్యాపారులు, ఇతరులకు మెరుగైన ధరలో వస్తు లభ్యతకు దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇటీవల ఆమోదించిన చట్టంలో ఖనిజ ఎక్స్ఛేంజ్ భాగంగా ఉందని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.  సంబంధిత మార్గదర్శకాలను త్వరలో జారీ చేస్తామని ఆయన వివరించారు. అమెరికా విధించిన సుంకాలు దేశీయ బొగ్గు పరిశ్రమపై పెద్దగా ప్రభావం చూపవని ఆయన అన్నారు. దేశం అమెరికాకు అల్యూమినియంను స్వల్పంగా ఎగుమతి చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం బొగ్గు దిగుమతులను గణనీయంగా తగ్గించిందని, దీనివల్ల 60 వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని చెప్పారు.

**NSD**

---------------------------

**NAMASTE SCHEME**

నమస్తే పథకం కింద  ఇప్పటివరకు 60 వేల 586 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ కార్డులను అందజేసినట్టు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ వెల్లడించారు. 85,819 మంది కార్మికుల వివరాలు నమోదు చేయడంతో పాటు 76,736 మంది కార్మికులకు పిపిఇ కిట్‌లను అందజేసినట్టు ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) కింద బీహార్‌లోని పాట్నాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.. పారిశుద్ధ్య కార్మికుల గౌరవం, భద్రత,  సామాజిక-ఆర్థిక సాధికారత లక్ష్యాలుగా నమస్తే పథకం రూపొందించినట్టు ఆయన వివరించారు. PPE కిట్ల ప్రాముఖ్యత, ప్రయోజనం గురించి

అవగాహన కల్పించడానికి ఆకర్షణీయమైన రంగ్ పరిధాన్ కార్యక్రమాన్ని కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.

**NSD**

---------------------------

**REV. FIJI PM - INDIA VISIT**

మూడు రోజుల భారత్ పర్యటన నిమిత్తం ఫిజి ప్రధానమంత్రి సిటివేని రబుక ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో రబుకకు విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖల సహాయ మంత్రి సుకాంత మజుందార్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఫిజి ప్రధాన మంత్రితో పాటు ఆయన భార్య సులుయేటి రబుక కూడా ఉన్నారు. దేశంలో పర్యటించే ఫిజీ ప్రతినిధి బృందంలో ఆరోగ్య, వైద్య సేవల మంత్రి రతు అటోనియో లాలబలావు, ఉన్నతాధికారులు ఉన్నారు. ఫిజి ప్రధానమంత్రి హోదాలో రబుక భారత్ లో తొలిసారిగా పర్యటిస్తున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ఫిజి ప్రధాన మంత్రి రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చలు జరుపుతారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా సమావేశమవుతారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, రాజస్థాన్, తూర్పు మధ్యప్రదేశ్, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. బీహార్,

పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

---------------------------

**BIHAR - FLASH FLOODS**

వివిధ నదుల నీటి మట్టం ఊహించని విధంగా పెరగడంతో బీహార్‌లో వరద పరిస్థితులు నెలకొన్నాయి. నలంద, జెహానాబాద్, గయా జిల్లాల్లోని అనేక ప్రాంతాలలో ఫాల్గు, లోకాయిన్, ముహానే తదితర నదుల నీటి మట్టాలు అంచనాలకు అతీతంగా పెరిగాయి.

జార్ఖండ్ నుండి ఫాల్గు నదిలోకి అర్థరాత్రి పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేసిన తర్వాత ఈ పరిస్థితి ఏర్పడింది. దీనిని దృష్టిలో ఉంచుకుని, జల వనరుల శాఖ హై అలర్ట్ జారీ చేసింది. నలంద, జెహానాబాద్, గయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, వ్యవసాయ భూముల్లో అధిక శాతం పంటల నష్టం జరిగిందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**సైనిక దళ ప్రధాన అధికారి**

భారత సైనిక దళ ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, రేపటి నుండి నాలుగు రోజుల పాటు అల్జీరియాలో పర్యటిస్తారు.  ఈ పర్యటన నిమిత్తం ఆయన ఈ రోజు బయలుదేరి వెళ్లారు. భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల అధిపతి మధ్య ఇటీవల జరిపిన చర్చల నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతోంది. భారతదేశం-అల్జీరియా సంబంధాల ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది. ఇరు దేశాల మధ్య రియు అల్జీరియా మధ్య రక్షణ, భద్రతా సంబంధాలను ఈ పర్యటన బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.  సహకారాన్ని బలోపేతం చేయడం, ప్రాంతీయ, ప్రపంచ భద్రతా సవాళ్లపై దృక్పథాలను పంచుకోవడం, రక్షణ పారిశ్రామిక సహకారం కోసం

మార్గాలను అన్వేషించడంపై దృష్టి సారించడం ఈ పర్యటన లక్ష్యం. ఈ పర్యటన సందర్భంగా, జనరల్ ద్వివేది ఆ దేశ నాయకత్వంతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహిస్తారు.

**NSD**

---------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

---------------------------

**SINGHAL DP-1 24.08.2025**
**DELHI -SPEAKERS CONFERENCE**

Home Minister Amit Shah today inaugurated the two-day All India Speakers' Conference at Delhi Assembly in the National Capital. The conference has been organised to commemorate the Centenary year of Vithalbhai Patel, the first elected Indian Speaker of the Central Legislative Assembly.

This historic event, being held in the national capital for the first time, brings together Speakers and Deputy Speakers of State Legislative Assemblies, as well as Chairmen and Deputy Chairmen of State Legislative Councils. The deliberations during two days event are expected to provide a meaningful platform for presiding officers to share experiences, exchange best practices, and explore new approaches for the functioning of legislatures. With a special focus on digital innovations such as the AI-

enabled tools, the Conference aims to strengthen transparency, efficiency, and responsiveness in lawmaking. The Home Minister also inaugurated a special exhibition showcasing rare archival records, photographs, and documents on Vithalbhai Patel and the evolution of India's parliamentary institutions was also inaugurated. A commemorative postage stamp based on his life was also released.

**<>>ANAND/MAIL/1147HRS**

**NAMASTE scheme**

Under the NAMASTE scheme, 85,819 Sewer & Septic Tank Workers have been profiled so far, 76,736 workers have been provided PPE Kits, and 60,586 workers have been given Ayushman Cards: SJE Minister Under the Government of India's National Action for Mechanized Sanitation Ecosystem (NAMASTE) Scheme, a program was organized on 23.08.2025 at Shri Krishna Memorial Hall, Gandhi Maidan Road, Kargil Chowk, Patna, Bihar in the esteemed presence of Dr. Virendra Kumar, Hon'ble Union Minister, Ministry of Social Justice & Empowerment, Government of India.

The Hon'ble Minister shared information about the NAMASTE scheme, aimed at ensuring dignity, safety, and social-economic empowerment of sanitation workers. He informed that under the scheme, 85,819 Sewer & Septic Tank Workers have been profiled so far, 76,736 workers have been provided PPE Kits, and 60,586 workers have been given Ayushman Cards.

To promote awareness of the importance and utility of PPE Kits, an attractive Rang Paridhan program (Fashion Show) was also organized, which received appreciation from all.In Patna, a total of 408 Sewer & Septic Tank Workers have been validated through profiling, out of which 25 SSWs and 25 Waste Pickers were symbolically provided PPE Kits during the program, and 25 sanitation workers were handed Ayushman Cards. Additionally, safety equipment was distributed for ERSU.

**SHUKLA** **MP-I**

**24.08.2025**

**REV. FIJI PM - INDIA VISIT**

Prime Minister of Fiji, Sitiveni Ligamamada Rabuka, will be on a three day visit to India beginning today. **He arrived in New Delhi this morning. Mr Rabuka was received by Minister of State for Education and Ministry of Development of North Eastern Region**

**Sukanta Majumdar at the airport. The Fijian Prime Minister is accompanied by his spouse Sulueti Rabuka. The delegation include Minister of Health and Medical Services, Ratu Atonio Lalabalavu and senior officials.**

External Affairs Ministry said in a statement that **this is the first visit** to India by Prime Minister Rabuka in his present capacity. During his visit to New Delhi, the Fiji Prime Minister is scheduled to hold talks with Prime Minister Narendra Modi tomorrow. He will also call on President Droupadi Murmu.

The visit underscores the longstanding and enduring ties between India and Fiji. It reaffirms the continued commitment of both countries to further strengthen the bilateral relationship across all sectors and deepen close people-to-people ties.

**AKSHIT/DRISHTI/CB/Suparna/Mail/0727**

**SHUKLA MP-I 24-08-2025**

**IMD WEATHER**

The Indian Meteorological Department (IMD) has issued a red colour warning for extremely heavy rainfall over East Rajasthan today. IMD has forecast heavy to very heavy rainfall at isolated places over Haryana, Chandigarh, Delhi, Uttarakhand, Rajasthan, East Madhya Pradesh and Gujarat. According to IMD, isolated places of Bihar, Jharkhand, Chhattisgarh, Himachal Pradesh, Punjab, Uttar Pradesh, Jammu and Kashmir, Ladakh, Konkan, Goa, Madhya Maharashtra, Nagaland, Manipur, Mizoram and Tripura, Odisha, West Bengal, Sikkim, Arunachal Pradesh, Assam and Meghalaya can experience heavy rainfall today. The weather agency predicted thunderstorms accompanied with gusty winds and lightning today at isolated places over Bihar, West Bengal, Jammu and Kashmir, Ladakh, Karnataka, Telangana, Andaman and Nicobar Islands and West Madhya Pradesh.

**AKSHIT/DRISHTI/0706**

**SHUKLA : KAMINI MP-I**
**24.08.2025**
**COAL MINISTER-MINERAL EXCHANGE**

Union Coal Mines Minister G Kishan Reddy has said the Centre will set up a mineral trading exchange similar to the London Metal Exchange. Interacting with the media in Hyderabad, he stated that the mineral exchange will be established in accordance with SEBI's norms. The proposed mineral exchange is expected to facilitate better price discovery for industries, traders and other stakeholders. He elaborated that the mineral exchange was made part of recently-passed legislation and the guidelines concerned will be issued soon. On the US Tariffs, he said they will not have much impact on the domestic coal industry. He further said the country exports aluminium to America in a small measure. Mr Reddy said the government had reduced coal imports substantially, saving foreign exchange to the tune of 60 thousand crore rupees. He explained that the steel-makers in the country have boilers built for using good quality imported coal, but the government is requesting private steel companies to calibrate the boilers to use Indian coal, which will reduce dependence on imports. Observing that the government is making efforts to export coal, he said production of coal and iron ore will be enhanced on a large scale.

**M S Lakshmi/Hyderabad/MAIL/0733**

**MANISH SINGHAL DP-1 24.08.2025**

**GAGANYATRI-RAJNATH**

Defence Minister Rajnath Singh today said that India is fully prepared for its first-ever human spaceflight mission, named Gaganyaan, and this is not just a technological achievement, but a new chapter in the journey of a self-reliant India. The Defence Minister said this while addressing the felicitation ceremony in New Delhi of Gaganyatris Group Captains Shubhanshu Shukla, Prasanth Balakrishnan Nair, Ajit Krishnan, and Angad Pratap, who have been selected for this mission. Mr Singh said that India's contribution is not merely sending satellites into space; the country has shown the world what it is capable of. The Minister said that India has already marked its presence from the Moon to Mars. Mr Singh stated that India does not see space merely as a field of research, but rather as a key to the economy, security, energy, and the future of humanity for tomorrow.

**BYTE - RAJNATH SINGH**

**https://x.com/ANI/status/1959483694483116535?t=9zUDlni1CdoAsfDoFjf84A&s=19**